# బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం





పినపాక : బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల చెక్కును అందజేస్తున్న విప్ రేగా, బూర్గంపహాడ్ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాంతారావు

పినపాక, అక్టోబర్ 24 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఇటీవల పినపాకకు చెందిన కొమరం రామచంద్రమూర్తి విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. మృతుడు బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండడంతో మృతునికి మంజూరైన రూ. 2 లక్షల విలువ గల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేసి మాట్లాడారు. పార్టీ సభ్యత్వం కలిగి ఉండి ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు బీమా సదుపాయం కల్పించినట్లు వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్‌తోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, ఎంపీటీసీ చింతపంటి సత్యం, సీనియర్ నాయకులు కొలేటి భవాని శంకర్, గణేశ్, తిరుపతి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

**క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి : రేగా**

బూర్గంపహాడ్, అక్టోబర్ 24 : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధేహధారుడ్యాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మోరంపల్లిబంజర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్‌ట్రోర్నమెంట్ విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి వారికి ప్రోత్సాహం అందిస్తున్నదని, గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మన ప్రాంతానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, నాయకులు బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీశ్, కామిరెడ్డి రామకొండారెడ్డి, మేడం లక్ష్మినారాయణరెడ్డి, చేతుల పెద్దవీర్రాజు, ఖగేందర్‌రెడ్డి, బత్తుల కొండారెడ్డి, ఎక్కంటి శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, బాలనాగిరెడ్డి, కమిటీ నిర్వాహకులు ఆంజనేయరెడ్డి, నాగిరెడ్డి, లక్కిరెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్, భాను, సందీప్, వేణు, విజయ్‌కాంత్‌రెడ్డి, కొండారెడ్డి, మహేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టు వద్ద ముమ్మర తనిఖీలు



వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

బూర్గంపహాడ్, అక్టోబర్ 24 : సరిహద్దు చెక్‌పోస్టువద్ద బూర్గంపహాడ్ పోలీసులు మంగళవారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఆంధ్రా, తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం, డబ్బు తరలింపు జరగకుండా ఎప్పటికప్పుడు పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నారు. వచ్చిపోయే వాహనాలను నిలిపి ప్రతి వాహనాన్ని పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం కూడా వాహన తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మణుగూరు టౌన్, అక్టోబర్ 24: తొగ్గూడెంకు చెందిన యువకుడు ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తొగ్గూడెం గ్రామానికి చెందిన మనోజ్ (22) ఆదివారం రాత్రి బతుకమ్మ సంబురాలు ముగిసిన అనంతరం నిమజ్జన కార్యక్రమానికి మణుగూరు వెళ్లి తిరిగి వస్తూ తొగ్గూడెం సమీపంలో ప్రమాదవశాత్తూ కింద పడి గాయపడ్డాడు. స్థానికులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోలీసులు పంచనామా నిర్వహించినట్లు తెలిపారు.

## భక్తులతో ఆలయాలు కిటకిట



సారపాక : బసప్పక్యాంప్‌లో అమ్మవారికి భక్తుల పూజలు

సారపాక, అక్టోబరు 24 : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించిన దసరా పండుగ సంబురాలు అంబరాన్నంటాయి. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సారపాకలో బసప్పక్యాంపు, మసీదు రోడ్, మణుగూరు రోడ్, ముత్యాలంపేట, సాకేతపురి వర్తకసంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా దుర్గమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఉత్సవకమిటీల నిర్వాహకులు వివిధ అలంకరణలతో అలంకరించగా భక్తులు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్యాలంపేటతో పాటు మిగిలిన ఉత్సవకమిటీల వద్ద అమ్మవారి మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానాలు ఏర్పాటు చేయగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**సాకేతపురి వర్తకసంఘం ఆధ్వర్యంలో...**

సారపాక వర్తకసంఘం ఆధ్వర్యంలో మండపంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి దసరా పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో వర్తక సంఘం, ఉత్సవకమిటీ నిర్వాహకులు మండపం వద్ద శమీపూజ, చండీహోమం నిర్వహించారు. అనంతరం సారపాక పురవీధుల్లో అమ్మవారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉత్సవకమిటీల నిర్వాహకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: మణుగూరులో దసరా వేడుకలు అంబరాన్నంటాయి. భద్రాద్రి స్టేడియంలో సోమవారం నిర్వహించిన రామ్‌లీలా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జీఎం దుర్గం రాంచందర్ మాట్లాడుతూ.. సింగరేణి పోటీ ప్రపంచంలో రాణిస్తున్న తీరు వివరించి రానున్న రోజుల్లో ముందున్న లక్ష్య సాధనను వివరించి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు అందిస్తున్న సేవలను, కల్పిస్తున్న అంశాలను వివరించారు. సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన రామ్‌లీలా కార్యక్రమాన్ని వీక్షించడానికి కార్మికులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.



సాంస్కృతి కార్యక్రమాలు

## అమ్మవారికి రేగా దంపతుల ప్రత్యేక పూజలు

కరకగూడెం, అక్టోబర్ 24 : దసరా పండుగను సోమవారం మండల వ్యాప్తంగా ప్రజలు సంతోషాల నడుమ జరుపుకున్నారు. స్థానిక ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు దంపతులు మండలంలోని రాళ్లవాగు వద్ద కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సావాల్లో పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు విప్ రేగాను ఘనంగా శాలువతో సత్కరించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సరా పండుగను పురస్కరించుకుని దుర్గామాత పూజ, ఆయుధపూజ, వాహనాల పూజ కార్యక్రమం నిర్వహించారు.



అమ్మవారి పూజల్లో విప్ రేగా దంపతులు



ఆయుధ పూజలో పాల్గొన్న డీఎస్పీ, సీఐ, ఎస్సైలు

మణుగూరు టౌన్: అక్టోబర్ 24 : దసరా సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు సోమవారం ఆయుధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆయుధ పూజ నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈ పూజల్లో డీఎస్పీ రాఘవేందర్, సీఐ రమాకాంత్, ఎస్ఐ శ్రీనివాస్, రాజేశ్, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## యువకులకు రేగా అభినందన, సత్కారం

బూర్గంపహాడ్, అక్టోబర్ 24 : మోరంపల్లిబంజర గ్రామంలో ఎస్సైగా ఎంపికైన మేడం తేజేశ్వర్‌రెడ్డి, ఫైర్ కానిస్టేబుల్ పేరం వెంకట్రామిరెడ్డి, బెటాలియన్ కానిస్టేబుల్ మారుడి వెంకటేశ్వరరెడ్డిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారికి శాలువాలు కప్పి సత్కరించారు. కృషి, పట్టుదలతో గోల్ ఏర్పాటుచేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని, యువత వీరిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు కామిరెడ్డి శ్రీలత, బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు సాధించిన వారిని అభినందిస్తున్న ఎమ్మెల్యే

## రామాలయ అభివృద్ధికి వితరణ

అశ్వాపురం, అక్టోబర్ 24 : మొండికుంటలో నిర్మిస్తున్న సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి జాలె నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు, ప్రవాసభారతీయుడు జాలె సుధాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి మాతృమూర్తి జాలె నరసమ్మ చేతులమీదుగా ఆలయ నిర్మాణంలో భాగంగా ధ్వజస్తంభం, నవగ్రహాలు, ఉత్సవవిగ్రహాల ఏర్పాటుకు రూ.5 లక్షల చెక్కును మంగళవారం వితరణగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్, జాలె రామకృష్ణారెడ్డి, పాటి మన్మధరెడ్డి, వెంకటరెడ్డి, రేసు భిక్షంరెడ్డి, ఎడ్ల ప్రతాపరెడ్డి, సంగు ఈశ్వరరావు, సత్తిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దాతలు

## నూతన పోలీస్‌స్టేషన్ ప్రారంభం



పోలీస్‌స్టేషన్ ప్రారంభించి పోలీసు సిబ్బందితో ఎస్సైలు

బూర్గంపహాడ్, అక్టోబర్ 24 : మండల కేంద్రంలో నిర్మించిన పోలీస్‌స్టేషన్‌ను ఎస్సై రాజ్‌కుమార్ విజయదశమి సందర్భంగా సోమవారం ప్రారంభించారు. అనంతరం స్టేషన్‌లో ఎస్సై తన సిబ్బందితో కలిసి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని, క్రైం రేట్ తగ్గించేందుకు తమవంతు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నాగభిక్షంతో పాటు ఏఎస్సై సత్యనారాయణ, సిబ్బంది యేసోబు, రామకృష్ణ, భద్రు, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేగాపై ఆరోపణలు అర్థరహితం

అశ్వాపురం, అక్టోబర్ 24 : రేగాపై ఆరోపణలు అర్థరహితమైనవని మండల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందగా పార్టీ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఎమ్మెల్యే రేగా మృతుడి కుటుంబానికి మంగళవారం పంపిణీ చేయడాన్ని కొందరు ప్రతిపక్ష నాయకులు వ్యతిరేకించడాన్ని ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన చేశారని కొందరు అవగాహన రాహిత్యంతో రేగాపై సోషల్ మీడియా వేదికగా గ్రూపుల్లో పోస్టులు పెట్టడాన్ని ఆయన విమర్శించారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలు

పినపాక, అక్టోబర్ 24 : మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పిత్రు అమావాస్య రోజున ఎంగిలిపూలతో ప్రారంభమైన వేడుకలు... సద్దులతో ముగిశాయి. ఎక్కడ చూసిన గ్రామాలన్నీ బతుకమ్మలతో నిండిపోయాయి. తీరొక్క పూలతో పేర్చిన అనంతరం గంగమ్మ ఒడికి బతుకమ్మలను చేర్చి.. గౌరమ్మను పూజించి వెళ్లి రావే బతుకమ్మ అంటూ గంగమ్మ ఒడికి సాగనంపారు.



బతుకమ్మ వేడుకల్లో మహిళల ఆటాపాట